

# సుభ

ఆ బాలికకు తలిదండ్రులు సుభాషిణి అనిపేరు పెట్టినపుడు, ఆమె పెరిగి మూగదవుతుందని యెవరనుకుంటారు? ఆమె అక్కలలో వొకరి పేరు సుకేశిని, మరొకరిపేరు సుహాసిని. నామ సామ్యం వుంటుందనే వుద్దేశంతో ఆమెకు సుభాషిణి అనిపేరు పెట్టాడు తండ్రి. ఆపేరు క్లుప్తపరిచి 'సుభ' అని పిలుస్తారందరూ.

ఆమె అక్కలకు వివాహం అయ్యింది ఆమెకు మాత్రం వివాహంకాలేదు. తలిదండ్రుల హృదయంమీద కుంపటివలె వున్నది ఆమె. మాట్లాడలేదు కనుక, ఆమెకు అనుభూతులుకూడా వుండవని భావించి, ఆమెముందే, ఆమెభవిష్యత్తును చర్చించి, తమ అదుర్దాను వెలిబుచ్చుతూవుంటే వారు ఇరుగు పొరుగు ఆయింటికి తానొక శాపమని తెలుసు కాని ఆమె మామూలు మనుష్యుల కంట పడకుండా, వొంటరిగా బ్రతకటానికి ప్రయత్నిస్తూ వుండేది.

ఆమెకు పెద్ద పెద్ద కనురెప్పలు కల నల్లకలువల వంటి నేత్రాలు వుండేవి. మనస్సులో కలిగిన ప్రతి భావానికీ ఆమె పెదవులు పలచని ఆకులవలే కదులుతూ వుండేవి.

మాటలు రానివారు కనుసన్నల వల్లనే భావాలను అర్థం చేసుకోగలరు. ఆ భాష, మాటల సరిహద్దులు లేక సముద్రం అంత గంభీరంగాను, స్వర్గం అంత స్వచ్ఛంగాను వుంటుంది. సంధ్యారాగం, సూర్యాస్తమయం. వెలుగు నీడలు, అందులో నృత్యం చేస్తవి. మాటలు రాని వారిలో ప్రకృతిలోవున్న ఔన్నత్యం వుంటుంది. అందువల్ల సుభను చూచి మిగిలిన పిల్లలు భయపడేవారు. ఆమెతో ఆడుకునేవారు కాదు. ఆమె మధ్యాహ్న సమయమంత నిశ్శబ్దంగానూ వొంటరిగానూ వుండేది.

ఆమె నివసిస్తున్న పల్లెటూరి పేరు 'చండీపురం'. అదివొక నది వొడ్డున

మూలం :—
రవీంద్రనాథ్ టాగూర్

అనుకరణ:—
ప్రమీలాదేవి

వుండేది. వృక్ష చ్ఛాయలతో అలము కొని వుండేది.

ఆమె వీలుదొరికి నప్పుడల్లా ఒక వృక్షం నీడలో వొంటరిగా కూర్చుని కాలం గడుపుతూ వుండేది.

సుభకు స్నేహితులు లేక పోలేదు. పశువుల కొట్టంలో వున్నరెండు గోవులు ఆమె స్నేహితులు. ఆమె యెప్పుడూ వాటిని పేరు పెట్టి పిలవక పోయినా, ఆమె అడుగుల సవ్వడిని అవి గుర్తు పట్టేవి. ఆమె యేదో గొణిగేది. ఆ గొణుగుడు. మాటల కన్నా స్పష్టంగా వాటి కర్థమయ్యేది. ఆమె లాలన, నిర్లక్ష్యం అవి మనుష్యుల మాటలకన్నా తేలికగా అర్థంచేసుకొనేవి. ఒక గోవు మెడను ఆమె కౌగలించుకుంటే ఆ గోవు తన చెంపతో ఆమె చెంపను రాసుకునేది. రెండవగోవు కరుణతోనిండిన కన్నులతో ఆమెను చూచి నాలుకతో ఆమె ముఖము ను తవిడేది. తన మనస్సును కష్టపెట్టే యేమాట విన్నా ఆమె వాటి చెంతకు వచ్చి శాంతి పొందేది.

సుభకు ప్రతాప్ అనే వొక స్నేహి తుడు వుండేవాడు. అతను సోమరి పోతు. ప్రతి పల్లెటూరికీ గాలి పీల్చు కోటానికి యేవిధంగా వొకటి రెండు ఖాళీ స్థలాలు అవసరమో, అదేవిధంగా కాలక్షేపానికి ఇద్దరు ముగ్గురు సోమరి పోతులు అవసరం. ప్రతాప్ ఈ అవ సరాన్ని తీర్చేవాడు.

ప్రతాప్‌కి చేపలు పట్టటం సరదా. సుభ అతనిని అక్కడ కలిసేది. చేపలు పట్టేటప్పుడు నిశ్శబ్దంగా కూర్చునే వ్యక్తి మంచి కాలక్షేపం. అందువల్ల సుభ అంటే ప్రతాప్‌కు యిష్టం. ఆత నామెను 'సు' అని పిలిచేవాడు. అతనిని ఆశ్చర్య చకితుడిగా చేసేపని యేదన్నా చెయ్యాలని ఆమె ప్రయత్నిస్తూ వుండేది. కాని ఏమిచెయ్య గలదు?

ఆమె ఈ విధంగా పెరిగి పెద్ద దయింది. చంద్రుడిని చూచి ఉప్పొంగిన సముద్రానికివలె, ఆమెలోనుంచి అర్థం కాని నూతన చైతన్యం వొకటి పొంగుకు వచ్చింది.

ఆమెకు వివాహం చెయ్యాలని తలి దండ్రులు ఆతురత పడసాగారు. గ్రామస్థులు ఆమెకు వివాహం చెయ్య నందుకు వారిని నిందించటమే కాకుండా, వెలి వేస్తామని బెదిరించారు కూడా. సుభ తండ్రి కొద్దిగావున్న వాడే. ఆయన కుటుంబం రోజుకు రెండుసార్లు చేపల కూర వొండుకు తినగలదు. అందువల్ల ఆయనకు శత్రువుల కొరత లేదు. స్త్రీల గుసగుసలు పట్టలేక ఆయన కొద్దిరోజుల పాటు గ్రామం విడిచి వెళ్ళాడు. కొన్నా

ళ్ళకు తిరిగివచ్చి "మనం కలకత్తా వెళ్లాలి," అన్నాడు.

అంతా కలకత్తా వెళ్ళటానికి సిద్ధపడ్డారు. మంచుతో కప్పబడిన సంధ్యాకాలంవలె, విచారంతో సుభ హృదయం బరువెక్కింది. భయవిహ్వలయై ఆమె తలిదండ్రుల కాళ్లను పెనవేసుకొని తిరిగింది. తన భయానికి కారణం తెలుసుకోవటానికి వారి ముఖాలను వెతికింది. కాని వారు ఆమెతో వొక్కమాట కూడా చెప్పలేదు.

ఒకరోజు చేపలు పడుతున్న ప్రతాప్ నవ్వుతూ, "సూ, నీకు వరుడు దొరికాడన్నమాట. నీకు వివాహం కాబోతున్నదన్నమాట. మమ్ములను పూర్తిగా మరచి పోకేం?" అన్నాడు.

ఈ మాటలకు బాణంతో కొట్టబడిన పక్షి వేటగాని ముఖంలోకి, "నీకు నేనేం అపచారం చేశాను?" అని చూచినట్లు చూచింది సుభ. ప్రతాప్ సమాధానం చెప్పకుండా తన పనిలో లీన మయ్యాడు.

ఆ రోజు ఆమె చెట్టుక్రింద కూర్చోలేదు. ఇంటికి వెళ్లి తండ్రి పాదాల మీద పడి, అతన్ని దీనంగా చూస్తూ గుండెలు అవిసి పోయేటట్లు యేడిచింది. తండ్రి ఆమెను ఓదార్చటానికి ప్రయత్నించాడు. కన్నీటితో అతని చెంపలు తడిసి ముద్దలైనాయి.

మరునాడే వారుకలకత్తా వెళ్ళవలసిన రోజు. సుభ కొట్టంలోకి వెళ్ళి తన సహచరులైన గోవులవద్ద సెలవుపుచ్చుకుంది. తన చేతితో వాటిని మేపింది. వాటి మెడలను కౌగలించుకుంది. వాటి ముఖాలలోకి చూచి కన్నీరు పెట్టుకుంది. తాను మామూలుగా కూర్చునే నది వొడ్డున వున్న స్థలానికివెళ్ళి కూలబడింది. భూదేవిని, "తల్లీ నన్ను విడిచిపెట్టకు. నేను చేస్తున్నట్టుగా, నీవు నన్ను గట్టిగా కౌగలించుకొని విడిచిపెట్టకు," అని ప్రార్థించినట్లుగా కనపడింది.

వారంతా కలకత్తా వెళ్ళారు. వొకరోజు సుభ తల్లి ఆమెను అందంగా అలంకరించింది. లేసుతో జుట్టును బంధించింది. నగలను తొడిగింది. ఆమె సహజ సౌందర్యాన్ని వీలైనంతవరకు మలిన పరిచింది. సుభ నేత్రాలు అశ్రుపూరితాలు అయినయి. కన్నీటివల్ల ఆమె కండ్లు యెక్కడ వుబ్బుతాయో అని భయపడి సుభ తల్లి ఆమెను కఠినంగా కోపగించింది. కాని ఆమె కన్నీటి ప్రవాహం ఆగలేదు.

వరుడు సుభను చూడటానికి వచ్చాడు. భగవంతుడు తన బలి పశువును యేరుకోవటానికి వచ్చినట్లు వచ్చాడు. సుభ తల్లిదండ్రుల ఆతురుత మిన్నుముట్టింది. ఆమె తల్లి, సుభకు యెన్నో సలహాలను చెప్పింది. ఆ సలహాలవల్ల ఆమె కన్నీరు యెక్కువయింది. ఆమెను మెల్లగా

పరీక్షకునిముందు నిలబెట్టారు. పరీక్షకుడు ఆమెను నఖశిఖ పర్యంతం చూచి, "పరవాలేదు," అన్నాడు.

అతను ఆమె కన్నీటిని చూచాడు. ఆమెది అతి మార్దవమైన హృదయమని వూహించాడు. తల్లిదండ్రులను విడిచి పెట్టటానికి అంతగా బాధ పడుతున్న హృదయం, తదుపరి తనకు చక్కగా వుపయోగ పడగలదని నిర్ణయించు కున్నాడు. ముత్యపు చిప్పలోని ముత్యముల వలె, ఆమె కన్నీటి బిందువులు, ఆమె విలువను హెచ్చించినాయి. పరీక్షకుడు యిక మాట్లాడ లేదు.

పంచాంగం తిరగవేయ బడింది. శుభ ముహూర్తం నిశ్చయింప బడింది వివాహం జరిగింది. మాటలురాని ఆ పిల్లను ఇతరులకు అప్పగించి, సుభ తల్లిదండ్రులు ఇంటికి తిరిగివచ్చారు. ఈవిధంగా వారికులం రక్షింప బడింది. స్వర్గంలో వారిస్థానం సుస్థిరం చేయ బడింది. వరునికి పశ్చిమ ప్రాంతాలలో పని కలిగి, వివాహం కాగానే తన భార్యను తీసుకొని అక్కడకు వెళ్లాడు.

పదిరోజులు గడవకముందే సుభకు మాటలురావని అందరికీ తెలిసింది. యెవరికైనా తెలియకపోతే తప్పు ఆమెదికాదు. ఆమె యెవరినీ మోసగించలేదు. ఆమెకండ్లు, యెప్పటి కప్పుడు, వున్న సంగతి వున్నట్లు చెపుతూనే



మే :- ఏమోయ్ రాజయ్యా, ఫోర్‌మన్, నీవు పని బాగా చేయవని, నీకసలు పని చాత గాదని చెప్పాడే.

వర్క :- అయ్యో, వాడిమాటలే నమ్మాలా వాడు పట్టి అబద్ధాలకోరండి.

మే :- ఇంకానయం, నీవు పనివాడవని. చాల బుద్ధిమంతుడవని చేప్తే, నమ్మి, నీకు జీతం పెంచుదామనుకున్నాను,ముందేచెప్పావు.

వున్నాయి. ఆ సంగతి ఇతరులు అర్థం చేసుకుని వుండకపోవచ్చు, ఆమెకు పుట్టినప్పటి నుంచీ పరిచితాలై, తన మూగ భాషను అర్థంచేసుకున్న ముఖాలు కరువయినాయి. నిశ్శబ్దపూరిత మయిన ఆమె హృదాయాన్ని అంతులేని దుఃఖం ఆవహించింది. అదికూడా నిశ్శబ్ద పూరితమైన దుఃఖమే! ఆ దుఃఖాన్ని హృదయాలను పరీక్షించగల ఒక్క భగవంతుడే వినగలడు. ★